క్లుప్తంగా

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం



శివమారుతి రెడ్డిని సన్మానిస్తున్న సంజయ్

కోరుట్లరూరల్: మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు శివమారుతిరెడ్డి సివిల్స్‌లో ఆలిండియా 132 ర్యాంకు సాధించగా శుక్రవారం అయిలాపూర్‌లో ఆయనను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ శివమారుతి రెడ్డి సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించటం నియోజకవర్గానికి గర్వ కారణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సర్పంచ్ పిడుగు రాధ, నాయకులు గుగ్గిళ్ల సురేష్ గౌడ్, పిడుగు సందయ్య, బద్దం తుక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి భూమిపూజ చేశారు. మెట్‌పల్లికి చెందిన చెర్లపల్లి అనిల్‌దీప్ గౌడ్ రూ.1లక్ష తో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సామ ప్రభాకర్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడ్ కట్ట లక్ష్మీనారాయణ, చెట్ల చంద్రశేఖర్‌గౌడ్, జగన్‌రావు, గౌడ సంఘ సభ్యులు బొనగని సత్తన్న, కట్ట రవిగౌడ్, కట్ట రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నం: ఈ నెల 3 నుంచి చేపట్టనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట పోస్టర్‌ను శుక్రవారం మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఉపాధ్యాయులు ఆవిష్కరించారు. గత కొన్నేళ్లు పాఠశాల సాధిస్తున్న ప్రగతిని వివరిస్తు రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలో అనేక మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ బుక్కుల పంపిణీ చేస్తామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం గద్దం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణప్రసాద్, మురళి, ఇమ్మానుయేల్, ఇబ్రహీం, మమత, లక్ష్మి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



శివాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

పెగడపల్లి: మండల కేంద్రంలో శుక్రవారం ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో చత్రపతి శివాజీ చిత్రపటానికి నాయకులు నివాళి అర్పించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కొమురెల్లి, నాయకులు గంగాధర్, పార్థసారథి, శ్రీనివాస్, శ్రీరంగారావు, మల్లేశం పాల్గొన్నారు.

ధాన్యంలో కోతపై విచారణ చేయాలి

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామానికి చెందిన వెల్ల మహిపాల్‌రెడ్డి తన ధాన్యంలో 11 క్వింటాళ్ల కోత విధించారని పేర్కొన్నారు. తాను 321.20 క్వింటాళ్ల ధాన్యంను తూకం వేసి తాళ్ల ధర్మారం కేంద్రం నుండి ధర్మపురి మిల్లుకు పంపించారని తెలిపాడు. ఇందులో 309.60 క్వింటాళ్ల వడ్లకు మాత్రమే ట్రక్‌షీట్ పంపించారని, తన ధాన్యంలో భారీగా కోత విధించడంతో తాను రూ.23,960 నష్టపోయినట్లు తన లాగా మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు ధాన్యం తూకంలో కోతలు పెట్టడంతో భారీగా నష్టపోతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని ఆయన కోరాడు.



క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ జెండావిష్కరణ



బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే జెండావిష్కరణ

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

రాష్ట్ర అవతరణ దినోత్సవాలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రం, కోరుట్ల, ధర్మపురి నియోజకవర్గ కేంద్రాలు, మెట్‌పల్లి, రాయికల్ పట్టణాలు, అన్ని మండల కేంద్రాలు, గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని పార్టీల కార్యాలయాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల అధ్యక్షులు, కార్యకర్తలు, అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- సాక్షి, నెట్‌వర్క్



ధర్మపురిలో జెండా ఎగుర వేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



జెండా ఎగుర వేస్తున్న డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



గొల్లపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



బుగ్గారంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



రాయికల్‌లో మున్సిపల్ చైర్మన్ జెండావిష్కరణ



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ



కథలాపూర్‌లో జెండావిష్కరిస్తున్న ఎంపీపీ



మల్లాపూర్ మండలంలో జెండావిష్కరణ



మంగేళలో సోనియా చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం



జిల్లా కేంద్రంలో జెండావందనం చేస్తున్న ఎస్పీ భాస్కర్



జెండావందనం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత



జిల్లా గ్రంథాలయంలో జెండావిష్కరిస్తున్న గ్రంథాలయ చైర్మన్

గ్రామాలాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

• రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల



ధర్మపురిలో మాట్లాడుతున్న మంత్రి కొప్పుల

ధర్మపురి: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమశాక మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి పట్టణంలో దశాబ్ది ఉత్సవాలకు హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు సీఎం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో మండలాల్లోని వివిధ గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్యం ఇతర పనుల కోసం ఈ నిధులు మంజూరయ్యాయని, వీటితో గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దాలని అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

నిరుపేదల సంక్షేమానికే 'మీరు నేను'

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



ఎమ్మెల్యే కు బొట్టు పెడుతున్న మహిళ

రాయికల్: గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల సంక్షేమం కోసమే మీరు నేను కార్యక్రమం రూపొందించినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి రాయికల్ మండలం భూపతిపూర్‌లో మీరునేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో రూ.47 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గ్రామంలో సీసీరోడ్లు, తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ మహేశ్వర్‌రావు, మండల అధ్యక్షులు కోల శ్రీనివాస్,వెంకటేశ్ గౌడ్‌నాయకులు ఎల్లాల దేవేందర్, జక్కుల రంజిత్, హరీశ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేం

జగిత్యాల: అమరుల త్యాగాలు మరువలేమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని గాంధీనగర్‌లో తెలంగాణ కోసం అసువులు బాసిన చిర్ర జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కౌన్సిలర్లు, నాయకులు ఉన్నారు.

ఉద్యానవనం ప్రారంభం

జిల్లా కేంద్రంలో కరీంనగర్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపంతో పాటు ఉద్యానవనం, జిమ్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు సంజయ్‌కుమార్, విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు లత, మకరంద్, ఆర్డీవో మాధురి, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్, గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు

పేద వారికి సేవా దృక్పథంతోనే ఆపరేషన్లు చేస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పావని ఆస్పత్రిలో 21 మంది నిరుపేదలకు కంటి శస్త్ర చికిత్సలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చదువు ఎంతో క్రీడలు అంతే ముఖ్యం

• కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



మినీ స్టేడియం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం: చదువు ఎంతో క్రీడలు అంతే ముఖ్యమేనని, క్రీడలతో మేధాశక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని ధర్మసాగర్ కాలనీలో రూ. 11 లక్షలతో నిర్మించిన మినీ స్టేడియాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, అందరూ స్నేహభావంతో క్రీడలు ఆడాలని కోరారు. అనంతరం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మినీ స్టేడియం అభివృద్ధి కోసం మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో మాట్లాడానని, నిధులు మంజూరు కాగానే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్టేడియం పక్కనే ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సంజయ్, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత, ఉపసర్పంచ్ రాంరెడ్డి, తహసీల్దార్ మహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, మెట్‌పల్లి ఎంపీపీ సాయిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎలేటి చిన్నారెడ్డి, ఎంపీటీసీ తిమ్మని రాములు, వైస్ ఎంపీపీ నొముల లక్ష్మారెడ్డి, మెట్‌పెల్లి సీఐ లక్ష్మీనారాయణ, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకుడు నేమూరి సత్యనారాయణ, నాయకులు జేడీ సుమన్, సుగుణాకర్‌రావు, నేమూరి నరేశ్ పాల్గొన్నారు.

తెలంగాణ ముద్దుబిడ్డకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు రావడం గర్వకారణం

తెలంగాణ ముద్దు బిడ్డ, ఇబ్రహీంపట్నం వాసి రాజ్‌పాల్‌కు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు రావడం గర్వకారణమని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. ముంబై నుంచి స్వగ్రామం వచ్చిన రాజ్‌పాల్‌ను శుక్రవారం ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత, చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా దశాబ్ది ఉత్సవాలు

జగిత్యాల: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లాలో వైభవంగా నిర్వహించ నున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు.

వ్యాక్సినేషన్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వ్యాక్సినేషన్ సెంటర్ ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో

రాయికల్: గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, చిన్నారులు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో శ్రీధర్ కోరారు. శుక్రవారం రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడారు. వ్యాక్సినేషన్ కేంద్రంలో వైద్యులందరూ అందుబాటులో ఉంటారని, సమయపాలన పాటించని వైద్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పీవో శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ సతీశ్, వైద్యులు నాగేంద్ర, హెచ్‌ఈవో శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థికసాయం

మల్లాపూర్: మండలంలోని వేంపల్లిలో శుక్రవారం అనారోగ్యంతో గుగ్లావత్ మోతిలాల్ అనే వృద్ధుడు మృతి చెందగా, సర్పంచ్ బిట్ల సరోజన, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, ఉపసర్పంచ్ వెల్మల రాజనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి నరేశ్, వార్డుసభ్యుడు జహిందర్, నాయకులు బిట్ల నరేశ్, గుగ్లావత్ రాజేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాలకు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గ తీర్మానం ప్రకారం గ్రామంలోని ఎవ్వరూ మృతి చెందిన దహన సంస్కారాలకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

ఎంట్రెన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల

గొల్లపల్లి: గొల్లపల్లి ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రాజ్‌కుమార్ తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు సంబంధించి ఎంపికైన విద్యార్థుల జాబితాను పాఠశాలలో బోర్డుపై ఉంచినట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 5 లోపు సంబంధించిన ధ్రువపత్రాలతో సంప్రదించి అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో సీటును వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థులకు కేటాయిస్తామని పేర్కొన్నారు.

తప్పిన ప్రమాదం..



కూలిన స్లాబ్ పెచ్చులు

సారంగాపూర్: బీర్‌పూర్ మండల పరిషత్ కార్యాలయ స్లాబ్‌పై పెచ్చులు శుక్రవారం పెద్ద ఎత్తున కూలి కింద పడ్డాయి. బీర్‌పూర్ మండలం నూతనంగా ఏర్పాటైన తరువాత మండల పరిషత్ కార్యాలయాన్ని ఓ ప్రైవేట్ భవనం అద్దెకు తీసుకుని నిర్వహిస్తున్నారు. స్లాబ్ పూర్తిగా పాతది కావడంతో తరచూ పెచ్చులూ ఊడిపడుతూనే ఉన్నాయి. కాని రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న సమయంలో కార్యాలయంలోని సిబ్బంది, ఎంపీపీ మసర్తి రమేశ్, ఎంపీడీవో మల్లారెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తుండగా, ఒక్కసారిగా స్లాబ్ పెచ్చులు కూలిపోయాయి. వాళ్లు వచ్చి చూసేసరికి భవన పై పెచ్చులు కూలి కింద పడ్డాయి. అందరూ కార్యాలయం బయట ఉండడంతో ప్రమాదం జరగలేదు. కాగా కార్యాలయాన్ని మరో చోటికి మార్చాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి లేఖలు రాస్తూనే ఉన్నారు. కానీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు.



కోరుట్ల ఎమ్మెల్యే కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు

అగ్ని ప్రమాద బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు

సారంగాపూర్: అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండల కేంద్రంలోని ఆసునూరిగూడెంలో ఇటీవల ఇళ్లు కాలిపోయి బంగారం, వెండి, పత్తి, ఇతర వస్తువులు కాలిపోయిన బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించారు. ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఈ రెండు కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే రూ.20 వేలు అందించారు. ఆయన వెంట ఉమ్మడి జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ముప్పాల రాంచందర్‌రావు, సర్పంచ్ గర్షకుర్తి శిల్ప, మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు

పల్లెప్రగతిలో నిర్వహించిన పనులకు సంబంధించి చెక్కులను గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంపీవో ఇవ్వడం లేదని శుక్రవారం బీర్‌పూర్ సర్పంచ్ గర్షకుర్తి శిల్ప ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివిధ పనులకు సంబంధించి రూ.6.18 లక్షల బిల్లులు రావాల్సి ఉండగా, రూ.3.88 లక్షల బిల్లులకు మాత్రమే చెక్కులు ఇచ్చారని తెలిపారు. మిగిలిన 2.29 లక్షల డబ్బులు రావల్సి ఉండగా చెక్కులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. మన ఊరు మన బడి కింద కిచెన్‌షెడ్డు, పిల్లలకు భోజనశాల పనులు జరుగుతున్నాయని, దీనికి రూ. 1.70 లక్షల చెక్కులు ఇవ్వాల్సి ఉండగా ఇబ్బందికరంగా వ్యవహరిస్తున్నారని, ఈ విషయంపై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

గోదావరి హారతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కోరుట్ల: నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో ప్రారంభమయ్యే గోదావరి హారతి యాత్ర ఉత్సవాల పోస్టర్‌ను పట్టణంలో జిల్లా యాత్ర ప్రముఖ్ నరేంద్ర పన్నీరు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, జిల్లా హిందూ ఐక్యవేదిక అధ్యక్షుడు ఇందూరి సత్యం, బీజేపీ సీనియర్ నాయకుడు గుండేటి సంజీవ్, పాల్గొన్నారు.

సారంగాపూర్: నిజామాబాద్ జిల్లా కందకుర్తిలో శనివారం ప్రారంభమయ్యే గోదావరి హారతి యాత్ర పోస్టర్‌ను శుక్రవారం దుబ్బరాజన్న ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యాత్ర ప్రముఖ్ నరేంద్ర పన్నీరు, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్, దుబ్బరాజన్న ఆలయ చైర్మన్ పొరండ్ల శంకరయ్య, హిందు ధర్మజాగరణ్ సమితి నాయకులు పాల్గొన్నారు.

'రైతు దినోత్సవ సంబరాలను అడ్డుకుంటాం'

రాయికల్: మండలంలోని ఇటిక్యాలలో శనివారం నిర్వహించే రైతు దినోత్సవ సంబరాలను అడ్డుకుంటామని ఇటిక్యాల గ్రామ రైతులు తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఏకకాలంలోనే రూ.లక్ష రుణమాఫీ చేస్తానని ప్రకటించి నేటి వరకు అమలు చేయలేదని, అలాగే రైతులు రైస్‌మిల్లర్ల కోతలతో కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఏ విధంగా సంబరాలు చేసుకుంటామని ప్రశ్నించారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కొమ్ము ఆదిరెడ్డి, ఏలేటి జలేందర్‌రెడ్డి, గంగారెడ్డి, రాజిరెడ్డి, నరేశ్, రమేశ్, మహేందర్, నర్సింహారెడ్డి, లింగారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతువేదికల వద్ద దశాబ్ది సంబరాలు

కోరుట్ల రూరల్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని సంగెం, పైడిమడుగు, అయిలాపూర్, మోహన్‌రావుపేట క్లస్టర్లలో రైతువేదికల వద్ద ప్రత్యేక సంబరాలు నిర్వహిస్తామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ శుక్రవారం తెలిపారు. పైడిమడుగు రైతు వేదిక వద్ద నిర్వహించే సంబరాల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొంటారని పేర్కొన్నారు. రైతులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.